# Lesson Plan / Unit Plan

1. **ఉపాధ్యాయుని పేరు** : కె. సురేష్
2. **బోధిస్తున్న తరగతి** : తొమ్మిదవ తరగతి
3. **పాఠం పేరు** : 9.1 భూమి - మనం
4. **కావలసిన పీరియడ్ల సంఖ్య** : 8



## I. విషయావగాహన:










- విద్యార్థులు మన విశ్వం, సూర్యుడు, భూమి గురించి తెలుసుకుంటారు.
- విశ్వం మధ్యలో భూమి ఉందని మొదటి మానవులు భావించినది తప్పని తెలుసుకు
- 1370 కోట్ల ;సంవత్సరాల క్రితం విశ్వం ఆవిర్భవించందని గ్రహిస్తారు.
- భూమి ఒక గ్రహమని, భూమి స్వయం ప్రకాశం కాదని వివరించగలరు.
- భూమి కక్ష్య, అక్షం, పరిణామం గురించి తెలుసుకోగలుగుతారు.
- భూమి అంతర్గత నిర్మాణం – లక్షణాలను వివరించగలరు.
- భూపటలం, భూ ప్రావారం, భూ కేంద్ర మండలం లను వర్గీకరిస్తారు.
- భూ పటలం యొక్క కదలికలను బొమ్మలు గీచి వివరించగలరు.
- ఖండాలు, మహా సముద్రాలు ఎలా ఏర్పడినాయో తెలుసుకుంటారు.
- పాంథాల్సా, పాంజియాల తేడాలను తెలుసుకుంటారు.
- గోండ్వానా భూమి, లారేషియా భూమి లక్షణాలను వాటి స్థానాలను, కదలికలను తెలుసుకుంటారు.
- జిగ్ సా పజిల్ గురించి తెలుసుకుంటారు.
- భూమి గ్రిడ్ వ్యవస్థ గురించి తెలుసుకుంటారు.
- అక్షాంశాలు గురించి, రేఖాంశాల గురించి వాటి మధ్యగల తేడాల గురించి తెలుసుకుంట
- అక్షాంశాలను, రేఖాంశాలను డిగ్రీలు, నిమిషాలు, సెకండ్లు అని ఎందుకు పిలుస్తారో తెలుసుకుంటారు.
- భూమి అక్షం వంగి ఉండటం వల్ల కలిగే నష్టాలను తెలుపగలరు.



## II. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం:

- అక్షాంశాలు ఒక దానికొకటి సమాంతరంగా ఉంటాయి కాబట్టి వాటిని సమాంతర రేఖలను వ్యాఖ్యానిస్తారు.
- అక్షాంశ, రేఖాంశ రేఖల నిర్మాణానికి తీసుకున్న విధానాన్ని అందులోని సూక్ష్మ పరిశీలనను వ్యాఖ్యానిస్తారు.
- భూమిపై ఎందుకు 360 రేఖాంశాలు, 181 అక్షాంశాలు సూచించారో వ్యాఖ్యానిస్తారు.
- మనదేశంలో విభిన్న ప్రదేశాల మధ్య సమయాలలో గందరగోళాన్ని నివారించడానికి 82½° తూర్పు రేఖాంశాన్ని భారత ప్రామాణిక రేఖాంశంగా నిర్ణయించినట్లు, భారత ప్రామాణిక రేఖాంశానికి గ్రీనిచ్ రేఖాంశానికి 5 ½ గంటల వ్యత్యాసం ఉంటుందని వ్యాఖ్యానిస్తారు.

## III. సమాచార నైపుణ్యాలు:



- అట్లాసు ఆధారంగా క్రింది పట్టికకు అవసరమైన సమాచారాన్ని సేకరిస్తారు.

| భూ భాగం | ఖండాలు |
|---|---|
| ఉత్తరార్ధగోళం | |
| పశ్చిమార్ధగోళం | |
| దక్షిణార్ధగోళం | |
| తూర్పు అర్ధ గోళం | |




## IV. సమకాలీన అంశాలపై ప్రతిస్పందన:



- భూమి అకస్మాత్తుగా ఎర్పడినది కాదని, అది ఒక సుదీర్ఘ, సంక్లిష్ట ప్రక్రియల ఫలితంగా ఏర్పడిందని తెలపగలరు.
- అనేక యాదృచ్ఛిక ఘటనల ఫలితంగా భూమి మీద మానవులు రూపొందారని కొంతమంది నమ్ముతారు. లేకుంటే భూమి మీద ప్రాణం ఏర్పడి ఉండేదేకాదు" అనే అంశం పై విద్యార్థులు తమ వాదోపవాదాలను తెలుపుతారు.
- భూ ప్రావారంను అధ్యయనం చేయటానికి మనం దాని వరకు ప్రయాణించలేం. అయితే భూ ప్రావారంలోని పదార్థాల ద్వారా దాన్ని అధ్యయనం చేయవచ్చు ఈ పదార్థాలు ఏమిటో వాటిని ఎలా పొందవచ్చో తెలుపగలరు.




## V. పట నైపుణ్యాలు:

- విద్యార్థులు భూమి కక్ష్యను గీసి చూపగలరు.
- గ్రహాల పరిమాణాన్ని బట్టి వాటిని చిత్రాలను గీయగలరు.
- భూమి అక్షాన్ని, భూమి తిరిగే దిశలను, భూమి ఆకారాన్ని గీయగలరు.
- భూమి అంతర్గత నిర్మాణాన్ని చిత్రం గీచి భాగాలను వివరించగలరు.
- భూ పటలం యొక్క కదలికలను బొమ్మలు గీచి వివరించగలరు.
- అట్లాసు ఉపయోగించి ఒక ప్రదేశం అక్షాంశ, రేఖాంశాలను పటంలో చిత్రించగలర






## VI. ప్రశంస సున్నితత్వం:

- భూమి ఏర్పడిన విధానాన్ని ప్రశంసిస్తారు.
- భూమిపై ప్రాణులు ఏర్పడిన విధానాన్ని ప్రశంసిస్తారు.
- లారెన్షియా, గోడ్వానా కదలికలను తెలుసుకొని ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తారు.
- భూమి ఆకారాన్ని తెలుసుకోవడానికి పూర్వీకులు చేసిన కృషిని అభినందిస్తారు.

| పీరియడ్ | బోధనాంశం | బోధనా వ్యూహం | బోధనా సామగ్రి |
|---|---|---|---|
| 1 | మన విశ్వం, సూర్యుడు, భూమి | చర్చా పద్ధతి, జట్టు కృత్యాలు | గ్లోబు, అట్లాసు, మ్యాపులు, చిత్రాలు |
| 2 | భూమి ఒక గ్రహం | చర్చా పద్ధతి, జట్టు కృత్యాలు | గ్లోబు, అట్లాసు, మ్యాపులు, చిత్రాలు |
| 3 | భూమి పరిణామం | చర్చా పద్ధతి, జట్టు కృత్యాలు | గ్లోబు, అట్లాసు, మ్యాపులు, చిత్రాలు |
| 4 | భూమి అంతర్గత నిర్మాణం | చర్చా పద్ధతి, జట్టు కృత్యాలు | గ్లోబు, అట్లాసు, మ్యాపులు, చిత్రాలు |
| 5 | భూపటలం యొక్క కదలికలు | చర్చా పద్ధతి, జట్టు కృత్యాలు | గ్లోబు, అట్లాసు, మ్యాపులు, చిత్రాలు |
| 6 | భూమి గ్రిడ్ వ్యవస్థ | చర్చా పద్ధతి, జట్టు కృత్యాలు | గ్లోబు, అట్లాసు, మ్యాపులు, చిత్రాలు |
| 7 | అక్షాంశాలు | చర్చా పద్ధతి, జట్టు కృత్యాలు | గ్లోబు, అట్లాసు, మ్యాపులు, చిత్రాలు |
| 8 | రేఖాంశాలు | చర్చా పద్ధతి, జట్టు కృత్యాలు | గ్లోబు, అట్లాసు, మ్యాపులు, చిత్రాలు |

**టీచర్ నోట్స్:**

 **ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు**



ఉపాధ్యాయుని సంతకం | ప్రధానోపాధ్యాయుని సంతకం | సందర్శకుల సంతకం